# గుళ్లో పెళ్లి




-ఎం. ఆర్. వి. సత్యనారాయణ మూర్తి

హీరో హొండా తారురోడ్డు మి వేగంగా పరుగెడుతోంది

కొంచెం నెమ్మదిగా పోనీయ్ సుదీర్ అంది దమయంతి

అతని నడుము చుట్టూ చేం వేసి కూర్చున్న ఆమెకు లోలోప గర్వంగానే వున్నా పైకి అల చెప్పింది

మనం రెండెడ్ల బండిలో వెళితే అవత పురోహితుడు నెక్స్టు డ్యూటీ వుందంట వెళ్ళిపోతాడు అన్నాడు సుదీర్ మోటార్ సైకిల్ వేగ ఏమాత్రం తగ్గించకుండా

దమయంతి మదుర ఊహలలో తేలిపోతోంద ఇరవై అయిదేళ్ళుగా పెరిగిన ఈ శరీరంపైనా త పైనా కొద్ది నిముషాలకు సుదీర్‌కు సంపూర్ణ హక్కు లబిస్తుంది

హిందూదేశంలో వివాహ వ్యవస్థ చాల మహత్తరమైనది పెళ్ళి అవనివరకూ పుట్టింటిపై మమకారంతో వుండే ఆడపిల్ల పెళ్ళయ్యాకా తనూ తన భర్తా ఎల్లలే సర్వస్వంగా మారిపోతుంది

దమయంతీ సుదీర్‌ల పరిచయం చాలా విచిత్రంగా జరిగింది

దమయంతి పత్రికలకు కథలు రాస్తూ వుంటుంది తన కథ తనే స్వయంగా పోస్టు చేస్తుంది అది ఆమె సెంటిమెంట్

ఆ రోజు ఆఫీసుకెళ్ళే ముందు పోస్టాఫీసుకెళ్ళి కవరు వెయిట్ వేయించి స్టాంపులు అంటించి జేబు రుమాలుతో అద్ది పోస్టు బాక్సులో వేసి మెట్లు దిగుతుండగా మేడమ్ అంటూ సుధీర్ పిలిచాడు

ఒక్కసారి వెనుతిరిగి చూసింది తను అంతకు మునుపెన్నడూ చూడని వ్యక్తి ఆశ్చర్యపోయింది ఎందుకు పిలుస్తున్నాడా అని

ఈ కర్చీఫ్ మీదేనాండీ ?

తన కర్చీఫ్ అతని చేతిలో ఓహ్ ఇందాకా స్టాంపులు అంటించాకా బల్లమీద మర్చిపోయింది తను

థాంక్స్ అని కర్చీఫ్ తీసుకొని ఆఫీసుకు వెళ్ళిపోయిందామె

తర్వాత సుధీర్ నాలుగైదుసార్లు తారసపడ్డా డామెకు అతని సుందర రూపం ప్లెజెంటు మేనర్సు ఆమెని అతని పట్ల ఆకర్షితురాల్ని చేసాయి మూడు నెలలు గడిచేసరికి ఇద్దరూ ఒకరిని విడిచి ఒకరు వుండలేని స్థితికి వచ్చారు

అతను ఏం ఉద్యోగం చేయడని వ్యాపారం మీద గడించడం వాళ్ళకు చాలా తేలికైన పని అనీ అతని మాటల ద్వారా గ్రహించిందామె

పెద్దవాళ్ళకు తెలియకుండా గుళ్లో పెళ్ళి చేసుకొందామని అతను చేసిన ప్రపోజల్‌కు ఆమె

అంగీకరించింది పెళ్ళైతే వాళ్ళ పెద్దలు మనసులు మారి ఇద్దరినీ ఆదరిస్తారని ఆమె నమ్మిక

అందుకే ఈ రోజు టౌనుకు పది మైళ్ళ దూరంలో వున్న ప్రసిద్ధమైన వేణుగోపాలస్వామి గుళ్ళో పెళ్ళి చేసుకోవాలనుకొంటున్నారు నిన్ననే వచ్చి అన్ని ఏర్పాట్లు చేసుకొని వెళ్ళారిద్దరూ

పెళ్ళయ్యాకా కాశ్మీర్‌లో సుదీర్‌తో తను గడపబోయే హనీమూన్ గురించి మధుర ఊహలతో తేలిపోతున్న దమయంతి మోటార్ సైకిల్ సడన్ బ్రేక్‌తో ఆగడంతో ఒక్కసారి వాస్తవంలోకి వచ్చింది

ఎదురుగా దేవాలయం!

గుడి మెట్ల మీదే ఆహ్వానం పలికాడు పురోహితుడు

గబ గబా లోపలికి వెళ్ళి కాళ్ళు కడుక్కొని పీటల మీదకూర్చున్నారిద్దరూ పురోహితుడు మంత్రాలు చదువుతున్నాడు ఆలయ పూజారి వెంకటాచార్యులు కన్యాదాతగా వ్యవహరిస్తున్నాడు వెంకటాచార్యులకు సంతానం లేదు దమయంతి ద్వారా తమ కోరిక నెరవేరుతున్నందులకు వెంకటాచార్య దంపతుల ఆనందానికి అంతులేదు

సుముహూర్తం సమీపించింది

ఇంక మంగళ సూత్రధారణ చేయాలి

దమయంతి సిగ్గుగా తల వంచుకొని వుంది ఎంత ఉద్యోగస్తురాలైనా ఆమె కూడా ఆడదే

తల్లి దండ్రీ లేని అనాధయైన తన పెళ్ళికి వెంకటాచార్య దంపతులు కన్యాదాతలుగా ముందుకు వచ్చారంటే తన అదృష్టమే ఆ సమయంలో బేలతనంతు లోనయ్యింది

ఇంకొక సెకెనుంటే మాంగల్యబంధం జరిగేదే

అప్పుడే ఎవరూ ఊహించని సంఘటన జరిగింది

ఒన్ మినిట్ సుదీర్‌కుమార్ అన్న పిలుపుకి వెనక్కి తిరిగి చూసాడు సుదీర్

వందన వం ద న

ఒక్కసారి అతని మొహం రక్తవిహీనమై పోయింది

బొంబాయిలో వేశ్యాగృహంలో అమ్మేసిన ఈమె ఎలా బయట పడిందా అని ఆశ్చర్యపోతున్నావు కదూ! నీ పని పట్టడానికి నేను తప్పించుకొని ఇక్కడకు వచ్చాను

వందన మాటలకు ప్రక్కన బాంబు పడినట్లుగా పీలయ్యింది దమయంతి అయోమయంగా సుదీర్ కేసి చూసింది

నువ్వెవరో నాకు తెలియదు ఎవర్ని చూసి ఎవరనుకొంటున్నావో బుకాయించి తాళి కట్టడానికి మరలా సంసిద్ధుడవుతున్నాడతను


మిస్టర్ సుదీర్

చిరపరిచితమైన ఆ గొంతు వినగానే ప్రక్కకు తిరిగి చూసాడతను

తన మొదటి భార్య సరోజ

ప్రక్కింటి కుర్రాడితో తిరుగుతోందని అపవాదు వేసి ఆమె నగలన్నీ తీసేసుకొని పుట్టింటికి పంపేశాడు మూడేళ్ళు గడిచాక ఆమెను ఇప్పుడు చూస్తున్నాడు అదీ ఇనస్పెక్టర్ యూనిఫాంలో

మిస్టర్ సుదీర్ సంపాదనా వ్యామోహంలో పడి నీ విలాసాలకై ఎందరో ఆడపిల్లల జీవితాలతో ఆడుకొన్నావు నీ సరదా తీర్చుకోవడం కోసం నా మీద అపవాదు వేసి నన్ను బయటకు గెంటేసావు తర్వాతైనా నువ్వు కుదురుగా వున్నావనుకొన్నాను కానీ నా కంటే దారుణంగా వందనను



1



వజ్రసంకల్పం నేపథ్యంలో

## భూత ప్రేత పిశాచాల నుంచి రక్షించే రతనాలు, మాణిక్యాలు !!

వజ్ర, వైఢూర్యాలు, మణి, మాణిక్యాలు మన మనసులు దోచే సమ్మోహ దీపాలు కన్నులను మిరుమిట్లుకొలిపే మెరుపుతీగల్ని విసిరే నిధినిక్షేపాలు సంపద చిహ్నాలుగా, సంస్కృతికి ప్రతిరూపాలుగా, సౌందర్య రూపాలుగా మానవలోకాన్ని మైమరపించే వజ్రవైఢూర్యాలకు 12,000 సంవత్సరాల చరిత్ర ఉందంటే మనమంతా ఆశ్చర్యపోతాం స్టేటస్‌కు గుర్తుగా వాడబడుచున్న ఈ వజ్రాలు మూఢనమ్మకాలకు ప్రతీకలుగా ప్రజల చేతులకుండే కడియాలలో పొదగబడుతుండేవి కొన్ని రకాల రాళ్ళు, వజ్రాలు, మణులు ధరిస్తే భూత, ప్రేత, పిశాచాలనుండి రక్షణ కలుగుతుందని, ఆరోగ్యం బాగుంటుందనే నమ్మకం ఇప్పటికీ ప్రజలలో ఉండటం మనం నిత్యం చూస్తూనే ఉంటాం

ఈజిప్టు వాసులు మొట్టమొదటిసారిగా వజ్రాలను కళారూపాలుగా గుర్తించారు ఇస్లాం అలంకరణకు వీటిని ఉపయోగించినట్లు తెలుస్తున్నది. అలెగ్జాండర్ వంటి రాజులు, పర్షియన్ షాల దండయాత్రలవల్ల ప్రపంచంలోని మారుమూలల్లో ఉండే అభరణాలు, రత్నాలు యూరప్‌ను చేరి ఈ కళకు అత్యున్నతస్థానం కలిగేలా అభివృద్ధి చెందిందని చెప్పవచ్చు

వజ్రాలకు 12,000 సంవత్సరాల చరిత్ర ఉన్నప్పటికీ వీటికి స్వర్ణయుగం ప్రారంభమయింది మాత్రం ప్రస్తుత 20వ శతాబ్దంలోనే క్రీ పూ 1500 సంవత్సరాలనాటి డిజైన్లు, క్రీ శ 500 సంవత్సరాలనాటి వజ్రాలు కలిపి మనకిష్టమైన రీతిలో సరికొత్త రూపాలుగా వీటిని తీర్చిదిద్దగల సాంకేతిక అభివృద్ధి మనకీ శతాబ్దిలో లభించింది ఈ శతాబ్దంలో జరిగిన పరిశోధన, ప్రచురింపబడ్డ పుస్తకాలు, పురావస్తు పరిశోధనలవల్ల వజ్రాలకు స్వర్ణయుగం వచ్చిందని చెప్పవచ్చు

అసలీ వజ్రాలు ఎక్కడనుండి వస్తాయనే ప్రశ్న మనలో చాలామందికి వచ్చి ఉండవచ్చు పూర్వం వీటి జన్మస్థలాలు అతిరహస్యంగా ఉండేవి ఆ కాలంలో కౌత్‌లో మణులు, చైనాలో నీలిరతనాలు, ఆఫ్రికాలో బంగారం ప్రజలకు దొరుకుతుండేవి ఈ కాలంలో ప్రతిచోట ఆకర్షణీయమైన అద్దాల షోకేసులలో వజ్రాలనమ్మే దుకాణాలుంటున్నాయి


శాతవాహన

వజ్ర సంకల్పం :

అడుగడుగునా ఉత్తేజం రేకెత్తించే వజ్రఖచిత సీరియల్ !



జూన్ 2 సంచికనుంచే ప్రారంభం !


### గుళ్ళో పెళ్ళి

మోసగించావని ఇప్పుడే తెలుసుకొన్నాను చూ[illegible] మిస్టర్ కొంత మందిని కొంత కాలం మోసగించగలవు ఎల్లకాలం అందరి మోసగించలేవు పదస్టేషన్‌కు

దమయంతికి మబ్బుతెరలు ఒక్కసారి విడిపోయి సుదీర్ నిజస్వరూపం బయటపడింది

పారిపోదామని ప్రయత్నం చేసిన సుదీ[illegible] దమయంతి కాలు అడ్డు పెట్టడంతో బోర్లాప[illegible] పోయాడు అతని మాజీ బార్య అతని చేతులక బేడీలు వేసి గుడి బయట వున్న జీప్‌లో తీసుకుపోయింది

ఉద్యోగస్తురాలు రచయిత్రి అయిన దమయంతిని పెళ్ళి చేసుకొని కొంత కాలం సుఖంగ కాలక్షేపం చేసి ఆమె వద్ద నున్న డబ్బంతా కాజేసి ఉడాయిద్దామని ప్లాన్ వేశాడు సుధీర్

ఎప్పుడూ దినపత్రిక చదివే అలవాటు లేకపోవడమే అతనిని చట్టానికి పట్టిచ్చింది

దమయంతి వందన స్నేహితులు సుదీర్ వలన మోసగింపబడిన వందన అతికష్టం మీద బొంబాయి నుండి తప్పించుకొని వచ్చింది ఆ తర్వాత నర్స్ ట్రైనింగ్‌కు వెళ్ళి వైద్య వృత్తిలో శాంతి పొందుదామని నర్స్‌గా పని చేస్తోంది

సుదీర్ దమయంతితో పెళ్ళి విషయం చెప్పటానికి కొద్ది రోజుల ముందు తమ ప్రేమ విషయం వందనకు తెలుపుతూ సుదీర్ ఫొటో కూడా పంపింది దమయంతి ఇతనే ఆదర్శ వివాహం చేసుకోబోతున్నాడని వివరించింది

సుదీర్ ఫొటో చూసిన వందన చాలా కంగారు పడింది

ఈ దుర్మార్గుడి వలలో మరో అమాయకురాలు చిక్కుకోబోతోందని గ్రహించి ఒక ప్లాన్ వేసింది వందన

సుదీర్ ఫొటో పేపర్లో ప్రకటించి అతని వలన ఇంకా ఎవరైనా మోసపోయిన వారుంటే ఫలానా అడ్రస్‌కు రమ్మనమని దమయంతి అడ్రస్ యిచ్చింది

ఆ వార్త చూసిన సరోజ హుటాహుటిన అక్కడకు వచ్చేసింది భర్త నిరాదరణకు గురైన ఆమె పట్టుదలతో పోలీస్ ఆఫీసరుగా సెలక్టయ్యింది అమాయకులైన ఆడవాళ్ళకు తన లాగే అన్యాయం జరగకూడదని వాళ్ళను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతోనే ఆమె పోలీస్ ఆఫీసరుగా జాయినయ్యింది

ఒక మోసగాడి బారిన పడి తన జీవితం బుగ్గిపాలు కాకుండా రక్షించిన వందనకు ఎన్నిసార్లు కృతజ్ఞతలు చెప్పిందో దమయంతి అంతే లేదు

తమ చేతుల మీదుగా ఒక దుష్కార్యం జరగనందుకు పురోహితుడూ వెంకటాచార్య దంపతులు ఆనందించారు ●